www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 146 | శనివారం | 12 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేనిపై విచారణ పూర్తయ్యేనా?



6

# కఠిన చర్యలకు ఆదేశం

## వారణాసిలో యువతి గ్యాంప్ రేప్ పై ప్రధాని మోదీ ఆరా



తొలిఅడుగు, న్యూఢిల్లీ : వారణాసిలో జరిగిన 19 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారంపై ప్రధాని నరేంద్ర మోదీ కఠినమైన చర్యలకు ఆదేశించారు. మోదీ శుక్రవారం తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి వచ్చిన సందర్భంలో విమానం దిగిన వెంటనే అత్యాచార ఘటనపై ఆరాతీశారు. ఘటన గురించి అధికారులు ప్రధానికి వివరించారు. నగర పోలీసు కమిషనర్, డివిజనల్ కమిషనర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ప్రధాని నరేంద్ర మోదీకి పూర్తి వివరాలు వెల్లడించారు. నిందితులపై సాధ్యమైనంత త్వరగా కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించారు.

2

# ఓడిన చోటే గెలిచి చూపించా

## 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ



తొలిఅడుగు, అమరావతి : అవినీతిరహిత పాలనను చిత్తశుద్ధితో అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో నాలుగవ రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పేదలకు మంత్రి లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. భోజన విరామం అనంతరం తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. దీంతో ఈరోజు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధ, ఆవేదనతో పెరిగిన కసి నుంచే మంగళగిరి అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. మంగళగిరిలో గెలవలేని వాడివి ఇంకేం మాట్లాడతావ్ అని ఎగతాళి చేశారని.. కొడుకుని కూడా గెలిపించుకోలేకపోయాడని చంద్రబాబును అవమానించారని అన్నారు. ఓడిన చోట నుంచే అన్ని వర్గాల ప్రజల కోసం కష్టపడ్డానని

2

# మూసీ పనుల్లో వేగం పెంచండి

- డీపీఆర్ సిద్ధం చేయండి
- మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన అద్భుతంగా ఉండాలి
- వందేళ్ల అవసరాలకు తగినట్లుగా డ్రై పోర్టు
- ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి
- లేక్ వ్యూ పార్కులో జ్యోతిరావు పూలే విగ్రహం
- అధికారులతో సమీక్షల్లో సీఎం రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : ఫోర్త్ (ఫ్యూచర్) సిటీ వరకు మెట్రో రైలును విస్తరించాలని, అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మెట్రో రెండో దశ విస్తరణ పనులకు సంబంధించిన పురోగతిపై ఆరా తీశారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో రైలు విస్తరణ పనులు, మూసీ పునరుజ్జీవం పనులు, జాతీయ రహదారుల నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) పురోగతిపై ముఖ్యమంత్రి ఆయా శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో సంబంధిత అధికారులను

2




## రేపట్నుంచే దరఖాస్తులు ప్రారంభం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో భారీగా రైల్వే ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) తాజాగా నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 9,970 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టులను ఈ

2

## యాంకర్ రవి, సుడిగాలి సుధీర్‌పై హిందూ సంఘాల ఫైర్



తొలిఅడుగు, హైదరాబాద్ : బుల్లితెర నటులు యాంకర్ రవి, సుడిగాలి సుధీర్ చేసిన స్కిట్ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ఓ టీవీ షో సందర్భంగా వారు చేసిన స్కిట్‌పై హిందూ సంఘాల ప్రతినిధులు భగ్గుమన్నారు. హిందూ దేవుళ్లను అపహాస్యం చేస్తున్నారంటూ మండిపడుతున్నారు.

2

## ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం కీలక ప్రకటన



తొలిఅడుగు, వరంగల్ : తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో ఇవాళ(శుక్రవారం) మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్‌మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ

2

# 25 ఏళ్ల జైలు శిక్ష

## బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష



తొలిఅడుగు, హైదరాబాద్ : నాంపల్లిలోని పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2023లో హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ మక్త ప్రాంతంలో మైనర్‌పై శ్రీనివాస్ అనే యువకుడు అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. శ్రీనివాస్ అనే వ్యక్తి..బాలికను సెల్ ఫోన్ కొనిస్తానంటూ తన ఇంటికి తీసుకు వెళ్లాడు. అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రాణాలతో బయట పడిన తర్వాత.. తల్లిదండ్రులు నాంపల్లి పోలీసులను

2

## నయీం కేసులో ఈడీ దర్యాప్తు ముమ్మరం




తొలిఅడుగు, హైదరాబాద్ : గ్యాంగ్‌స్టర్ నయీం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. నయీంకు సంబంధించిన 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడి అధికారులు చర్యలు చేపట్టారు. 35 ఆస్తులను నయీం తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు

2

# కబ్జాదారులకు ఇక చుక్కలే




తొలిఅడుగు, హైదరాబాద్ : సాటిలైట్ సమాచారం తో చెరువులు ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, కబ్జాలకు కళ్లెం వేయడానికి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తో హైడ్రా ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పంద పత్రాలపై హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్, ఎన్ఆర్ఎస్సి డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ సంతకాలు చేశారు. ఓఆర్ ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా

2

## ఎమ్మెల్సీ విజయశాంతి భర్తకు ఓ వ్యక్తి బెదిరింపు



తొలిఅడుగు, హైదరాబాద్ : డబ్బులు ఇవ్వకపోతే కసి తీరేంతవరకు అతి దారుణంగా చంపేస్తానంటూ ఎమ్మెల్సీ విజయశాంతి భర్తను ఓ వ్యక్తి బెదిరించాడు.

2

# వారణాసిలో యువతి గ్యాంప్ రేప్ పై ప్రధాని మోదీ ఆరా

మొదటిపేజీ తరువాయి

ఇలా ఉండగా, వారణాసిలో 19 ఏళ్ల విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో ఇప్పటి వరకూ తొమ్మిది మందిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. బాధితురాలి తండ్రి చెబుతున్న వివరాల ప్రకారం, "నా కుమార్తె మార్చి 29న తన స్నేహితుడ్ని కలవడానికి ఇంటి నుండి బయలుదేరింది. మూడు నాలుగు రోజులైనా ఆమె ఇంటికి రాకపోవడంతో భయపడి, ఆమె కోసం చాలా చోట్ల గాలించాం. కానీ ఆమె ఆచూకీ దొరకలేదు. దీంతో ఏప్రిల్ 3న పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఏప్రిల్ 4న ఆమెను పోలీసులు కనుగొన్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. చికిత్స అనంతరం ఆమె సాధారణ స్థితికి చేరుకుని జరిగినదంతా వివరించింది," అని బాలిక తండ్రి చెప్పారు. "నా కుమార్తె ఇంటర్మీడియట్‌లో కామర్స్ చదివింది. ఆమెకు స్పోర్ట్స్ అంటే ఇష్టం. ఆమెకు పంతొమ్మిదేళ్లు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వాళ్లెవరూ నాకు తెలీదు. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇటువంటి వాళ్లకి బుద్ధి చెప్పడంలో దిట్ట. మాకు న్యాయం చేయాలని సీఎంను కోరుతున్నాను. నిందితుడిని ఉరితీయాలని నేను డిమాండ్ చేయను, కానీ శిక్ష చాలా తీవ్రంగా ఉండాలి, భవిష్యత్ లో ఇలాంటి తప్పులు చేయకుండా వాళ్లకి తగిన శాస్తి చేయాలి." అన్నారు. కాగా, నిందితుల్ని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ కేసులో మొత్తం 23 మందిని నిందితులుగా చేర్చారు. 11 మందిని బాధితురాలు గుర్తుపట్టలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, "యువతిని ప్రలోభపెట్టి తీసుకెళ్లి చాలా రోజుల పాటు అత్యాచారం చేశారు. 7 రోజుల వ్యవధిలో 23 మంది తనపై అత్యాచారం చేశారని బాధితురాలు ఆరోపించింది. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నాం. "ఆమెను చాలా మంది మద్యం తాగించి, సామూహిక అత్యాచారం చేశారు. చాలా మంది పాల్గొనడం అంటే అది ప్రీ ప్లాన్డ్ నేరమని అర్థమవుతోంది." అని పోలీసులు చెబుతున్నారు.

# రేపట్నుంచే దరఖాస్తులు ప్రారంభం

నోటిఫికేషన్ కింద భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి రైల్వే శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన జారీ చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తులు రేపట్నుంచి (ఏప్రిల్ 12) ప్రారంభమవుతాయి. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.. రైల్వే రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతితో పాటు ఐటీఐ పూర్తి చేసి ఉండాలి. లేదా సంబంధిత విభాగంలో మూడేళ్ల ఇంజినీరింగ్‌లో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ డిగ్రీ చేసి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై 01,2025 నాటికి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో మే 11, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250, ఇతరులకు రూ.500 చొప్పున




చెల్లించవల్సి ఉంటుంది. ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

# యాంకర్ రవి, సుడిగాలి సుధీర్‌పై హిందూ సంఘాల ఫైర్

మొదటిపేజీ తరువాయి

హిందువుల మనోభావాలను రవి, సుధీర్ దెబ్బ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందూ సంఘం నేత కేవశరెడ్డి.. యాంకర్ రవికి ఫోన్ చేసిన మాట్లాడిన ఆడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దేవుడి పేరితో డ్రామాలు చేయడం తగదంటూ రవిని ఆయన హెచ్చరించారు.

తమ దేవుళ్లను కించపరుస్తూ స్కిట్‌లు చేయడం ప్రతి ఒక్కరికీ ఫ్యాషన్ అయిపోయిందంటూ మండిపడ్డారు. సాటి హిందువుగా ఉంటూ దేవుళ్లను కించపరచడం ఏంటని ప్రశ్నించారు. తప్పు చేశాననే పశ్చాతాపం కూడా కనిపించడం లేదని యాంకర్‌పై కేశవరెడ్డి ఆగ్రహించారు. అయితే స్కిట్‌లో భాగంగానే తాము అలా చేశామని, హిందూ దేవుళ్లను తామెక్కడా కించపరచలేదని యాంకర్ రవి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి సినిమా(బావగారూ బాగున్నారా)కు సంబంధించిన సీన్లనే తాము రిక్రియేట్ చేసినట్లు చెప్పారు.కొత్తగా తాము చేసిందేమీ లేదన్నారు. స్కిట్ సమయంలో అక్కడున్న వారంతా చెప్పులు, షూలు తీసి మరీ చిత్రీకరించామని చెప్పుకొచ్చారు రవి. అయినా కేశవరెడ్డి మాత్రం మరోసారి ఇలాంటి చర్యలకు



పాల్పడవద్దంటూ ఘాటుగా హెచ్చరించారు. కాగా, ఒకప్పటి హీరోయిన్ రంభ టీవీ షోకి వచ్చిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, ఆమె నటించిన బావగారూ బాగున్నారా సినిమా సన్నివేశాన్ని బుల్లితెర నటులు ప్రదర్శించారు. సెట్‌లో నందీశ్వరుడిని పెట్టి, కొమ్ముల మధ్యలో నుంచి రంభను చూస్తారు సుడిగాలి సుధీర్. ఇలా చేయడంపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. మరోవైపు యాంకర్ రవికి కేశవరెడ్డి ఫోన్ చేసిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, తాను చేసింది తప్పేనని మరోసారి అలాంటి వీడియోలు చేయనంటూ యాంకర్ రవి ఓ వీడియో రిలీజ్ చేశారు.

# నయీం కేసులో ఈడీ దర్యాప్తు ముమ్మరం

ఈడి గుర్తించింది. అక్రమంగా, బలవంతంగా ఈ ఆస్తులను నయీం తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్ చేసుకున్నట్టు నిర్ధారించారు. 2022 మార్చిలో నయీం ఆస్తులపై ఈడీ అధికారులు మనీ లాండరింగ్ కేసు నమోదు చేశారు. అప్పటి ఐటీ అధికారులు, సిట్ సమాచారంతో ఈసీఐఆర్ నమోదు చేసింది. ఆస్తులు మొత్తాన్ని నయీం కుటుంబ సభ్యులు హసీనా బేగం, తహీరా బేగం, సలీమా బేగం, అబ్దుల్ సలీం, అహేలాబేగం, సయ్యద్ నిలోఫర్ , ఫిర్దోస్ అంజూమ్, మహమ్మద్ ఆరిఫ్ ,హసీనా కౌసర్ పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు ఈడి గుర్తించింది. వీరి పేర్లను ఈసీఐఆర్ లో నమోదు చేసింది. పలుమార్లు ఈడి సమన్లు పంపిన కూడా నయీం కుటుంబ సభ్యులు స్పందించలేదు. భువనగిరిలో ఉన్న క్రిస్టియన్ గోస్పెల్ మిషన్ సెక్రెటరీ ప్రభాకర్ నయీంపై ఫిర్యాదు చేశారు. నయీ%శీ% కుటుంబ సభ్యులు పేరు మీద అక్రమంగా ఆస్తులను రాయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇన్ని కోట్ల ఆస్తులు సంపాదించినా నయీం కుటుంబ సభ్యులు ఐటీ రిటర్న్స్ దాకలు చేయలేదు. దీంతో బినామీ యాక్టు కింద హసీనా బేగం పేరు చేర్చి ఆస్తులను ఈడీ అధికారులు జప్తు చేయనున్నారు. కాగా 2020 మార్చిలో నయీంపై ఈడీ అధికారులు మనీ లాండరింగ్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా గ్యాంగ్‌స్టర్ నయీం 2016 ఆగస్టులో షాద్‌నగర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన విషయం తెలిసిందే. నయీం మరణించడంతో అతని బాధితులంతా బయటకు వచ్చి ఫిర్యాదులు చేశారు. వాటిని విచారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసింది. విచారణలో దాదాపు 250 కేసులు నమోదు చేశారు. ఇందులో 27 హత్య కేసులతో పాటు అనేక నేరాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వీటికి సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇప్పటికీ ఆ కేసుల దర్యాప్తు పూర్తి కాలేదు.

# కబ్జాదారులకు ఇక చుక్కలే

మొదటిపేజీ తరువాయి

కసరత్తు ప్రారంభించిందని రంగనాథ్ చెప్పారు. ఎక్కడ చెరువు ఉంది ఆ చెరువు విస్తీర్ణం ఎంత కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని హైడ్రా సేకరిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల వివరాలతో పాటు.. చెరువుల హద్దులు అందుబాటులో ఉంటే ఆక్రమణలకు ఆస్కారం లేకుండా ఉంటుందని హైడ్రా కమిషన్ రంగనాథ్ తెలిపారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని అన్నారు.

# ఎమ్మెల్సీ విజయశాంతి భర్తకు ఓ వ్యక్తి బెదిరింపు

దాంతో అతడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. విజయశాంతి భర్త ఎం. వి శ్రీనివాస ప్రసాద్‌కు నాలుగేళ్ల క్రితం ఎం చంద్రకిరణ్ రెడ్డి అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను సోషల్ మీడియాలో ప్రమోషన్స్ చేస్తానని చంద్రకిరణ్ చెప్పుకున్నాడు. పనితీరు చూశాక కాంట్రాక్ట్ ఇస్తామని చంద్రకిరణ్‌కు శ్రీనివాస ప్రసాద్ చెప్పాడు. కొద్దిరోజుల తర్వాత అనుకున్న స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో అతడితో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండా పంపించేశారు. కానీ చంద్రకిరణ్ మాత్రం తాను విజయశాంతి కోసం సోషల్ మీడియాలో పనిచేస్తున్నాని చెప్పుకుంటూ పలువురు రాజకీయ ప్రముఖుల వద్ద కాంట్రాక్టులు కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం.. తనకు డబ్బులను ఎప్పుడు చెల్లిస్తారంటూ శ్రీనివాసప్రసాద్‌కు చంద్రకిరణ్ రెడ్డి మెసేజ్ చేశాడు. ఎటువంటి ఒప్పందం లేకుండానే చంద్రకిరణ్ డబ్బులు అడగడంతో ఇంటికొచ్చి మాట్లాడాలని శ్రీనివాసప్రసాద్ మెసేజ్‌లో సూచించగా, అతడు రాలేదు.

# ఓడిన చోటే గెలిచి చూపించా

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. 91వేల మెజారిటీతో గెలిపించిన ప్రజలు తనపై ఇంకా బాధ్యత పెంచారన్నారు. 'నా గౌరవం, పరువు కాపాడిన మంగళగిరి ప్రజల్ని గుండెల్లో పెట్టుకుని ఏ లోటు లేకుండా చూసుకుంటా' అని స్పష్టం చేశారు. వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని మంగళగిరి ప్రజలకు ఆస్తిగా పంచుతున్నామన్నారు. స్వచ్ఛతతో సహా అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు కలిసి కట్టుగా పని చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

కాగా.. ఈరోజు (శుక్రవారం) ఉదయం రత్నాలచెరువుకు చెందిన 600 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు మంత్రి లోకేష్. ఆపై మాట్లాడుతూ.. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటూ మీ లోకేష్ మీ ముందు నిలబడుతున్నారన్నారు. మంగళగిరి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి 13న శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే.. అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం జీవితాన్నే మార్చేసిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# 25 ఏళ్ల జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి

ఆశ్రయించారు. నిందితుడు శ్రీనివాస్‌పై పోక్సో కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసు విచారణ సమయంలో ఆధారాలు, సాక్ష్యాలు, బాలిక వాంగ్మూలాన్ని కోర్టు పరిగణలోకి తీసుకొంది. అలాగే వైద్య నివేదిక సైతం నిందితుడిపై అభియోగాలను నిజమేనని స్పష్టం చేశాయి. పోక్సో చట్టం కింద కేసు విచారించిన ప్రత్యేక కోర్టు.. నిందితుడు శ్రీనివాస్ దోషిగా తేల్చింది. దీంతో అతడికి 25 ఏళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించింది.

# మూసీ పనుల్లో వేగం పెంచండి

మొదటిపేజీ తరువాయి

కలిసి సంప్రదింపులు జరిపినట్లు రాష్ట్ర అధికారులు సీఎంకు వివరించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు(36.8కి.మీ), రాయదుర్గం-కోకాపేటనియోపోలీస(11. 6కి.మీ), ఎంజీబీఎస-చాంద్రాయ ణగుట్ట(7.5కి.మీ), మియాపూర్-పటాన్‌చెరు(13.4కి.మీ), ఎల్‌బీనగర్-హయత్‌నగర్(7.1కి.మీ)వరకు మొత్తం 76.4కిలోమీటర్లకు రూ.24,269 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని, అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపాలని ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ సంస్థలను మెట్రో విస్తరణలో భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు.

- లేక్ వ్యూ పార్కులో జ్యోతిరావు పూలే విగ్రహం

హుస్సేన్‌సాగర్ తీరాన ఇందిరాగాంధీ రోటరీ పక్కన గల లేక్‌వ్యూ పార్కులో సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి లేక్‌వ్యూ పార్కును సందర్శించారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసిన వైస్ చైర్మన్ అక్కిఅనిత సంతోష్

తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 11 : శుక్రవారం అల్లిపూర్ గ్రామంలో అల్లిపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సితారాములు గారి అధ్యక్షతన, వైస్ చైర్ పర్సన్ అక్కి అనిత సంతోష్ కుమార్ పంపిణీ చేశారు. విద్యార్థుల పరీక్షలు ఉండటం వలన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చేయడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ అవుతున్నది, కావున తల్లిదండ్రులు ప్రైవేట్ రంగం వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివిపించాలని గుర్తుచేస్తూ, ప్రైవేట్ స్కూల్లో చదువుతే పిల్లలు తల్లిదండ్రుల ప్రేమలకు దూరం అవుతారని, ఇప్పటి నుండే పిల్లల మెదడుపై భారం పడుతుందని, అలాగే తల్లిదండ్రుల పై ఫీజు భారం కూడా పడుతుంది అని గుర్తు చేశారు. మేము చదువుకున్నప్పుడు మా బాల్యంలో ఇలాంటి సదుపాయాలు లేకుండే ఇప్పుడు ప్రైవేటు పాఠశాలలను మించిన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో దొరుకుతున్నాయన్నారు. తల్లిదండ్రులు ఇప్పుడు వచ్చే విద్యా సంవత్సరానికి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ అడ్మిషన్లు చేయించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు చాలా అనుభవంతో విద్యను నేర్పుతారని, వాళ్లు అన్ని రకాల పరీక్షలు శిక్షణ పొంది, పిల్లలకు శిక్షణ ఇస్తారని గుర్తు చేశారు. ఇక ముందు ముందు తన అవసరం ఏమున్నా మీరు పాఠశాల తరపున నాకు చెప్పాలని సాధ్యమైనంత మేరకు పాఠశాలకు సహకరిస్తానని అక్కి సంతోష్ అనిత చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం చైర్ పర్సన్ మహంకాళి అర్చన, కుంబాల చంద్రశేఖర్, జంగాపల్లి శ్రీను, గోవిందారం బాలయ్య, జంగాపల్లి దేవయ్య, మోట్ల పవన్, బోయ తిరుపతి, శ్రీనివాస్, రవి, నాగరాజు, శంకర్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



తొలి అడుగు,చిన్నకోడూరు, ఏప్రిల్ 11 : గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుదని సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల పరిధిలోనీ ఇబ్రహీంనగర్ గ్రామంలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వచ్చినటువంటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, బీసీ మరియు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గార్లు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులను అన్నివిధాలుగా ఆదుకుటుందని అన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీకృష్ణ వెంట వెళ్ళి పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రులు మాట్లడుతూ నియోజకవర్గం లో వడగండ్ల వానతో నష్టపోయిన వరి, మిర్చి, మామిడి ఇలా అన్నిరకల నష్టపోయిన రైతు పంట ను అంచనా వేయాలని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకుంటుందనీ కలెక్టర్ గారికి ఆదేశాలు జారిచేసారు అనంతరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రులకు, నియోజకవర్గ ఇంచార్జ్ కి ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానం చెసారు ఈ కార్యక్రమం లో %౦౩% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ నాయకులు ఉడుత వేణు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ రేపు12.04.2025 రోజున జనగామ పట్టణ ప్రవేట్ డిగ్రీ కళాశాల బంద్ కి పిలుపునిచ్చిన విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్ ముదిరాజ్

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 10 : పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియాబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని చెప్పి గత కొన్ని రోజులుగా సామాజిక కార్యక్రమాలులి నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ స్పందన లేకపోవడానికి నిరసిస్తూ రేపు12.4.2025 శనివారం రోజున జనగామ పట్టణ ప్రైవేట్ డిగ్రీ కళాశాల బందుకు పిలుపునివ్వడం ఇవ్వడం జరిగింది కేవలం ఒక జనగామ పట్టణంలోనే ప్రత్యక్షంగా 300 అధ్యాపకుల కుటుంబాలకు పరోక్షంగా దాదాపు 5 వేలకు పైగా విద్యార్థులు స్కాలర్షిప్ మరియు రియాంబర్స్మెంట్లు లేక విద్యార్థులు ఉపాధ్యాయులు కళాశాల యజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేపటి బందు తోటనైనా ప్రభుత్వం స్పందించాలని అన్నారు



కార్యక్రమంలో టీ జీ వి పి జిల్లా ప్రధాన కార్యదర్శితో కౌశిక్ పట్టణ అధ్యక్షులు వెంబడి అజయ్ సాయి ఈశ్వర్ అర్జున్ కార్తీక్ సిద్దు గంగరాజు అనిత ప్రణీత సంధ్య కీర్తన శోభిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మహత్మ జ్యోతిబాపూలే 119 వ జయంతి వేడుకలు



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 11 : బలహీన వర్గాల ఆశాజ్యోతి ,గొప్ప సామాజిక దార్శనికుడు గ ,సంఘ సంస్కర్తగ,అణగారిన వర్గాల విద్యాబివృద్ధి కై బాటలు వేసిన గొప్ప సామాజిక తత్వవేత్త ,వివక్షలేని సమానత్వ సమాజంకోసం జీవితాంతం శ్రమించి న గొప్ప వ్యక్తి .
ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడుబీ మొనగారి రాజు ,కార్యదర్శి నక్క రాములు గౌడ్ ,నేతలు సుఖెందర్ రెడ్డి, గుంటుకుశ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, రాంచంద్రరెడ్డి,జంగంరమేష్ గౌడ్ ,శివులు, వూడెంశ్రీనివాస్ రెడ్డి ,జహీర్, అజ్గర్,మంద నర్సింలు ,మన్నె అరుణ్,శ్రావణ్,మల్లారెడ్డి,ర ంగంపేట నాగరాజు,కొడకండ్ల బాలు,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బౌద్ధ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

తొలిఅడుగు, మణుగూరు ఏప్రిల్ 11: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు శుక్రవారం నాడు మణుగూరు ఏరియా బౌద్ధ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బౌద్ధ అభిమానీ సామాజిక కార్యకర్త ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలోనే లేదా ఈ భూమి మీద మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు అదేవిధంగా ఆధునిక భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ ఆధునిక సమాజంలో పీడిత,వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం,సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా 150 సంవత్సరాల క్రితమే పోరాడి అనేక విజయాలు సాధించిన జ్యోతిబాపూలే దేశంలోని పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బౌద్ధ అభిమానులు కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు,వి. శంకర్, కే నాగేశ్వరరావు,యు శివరామకృష్ణ, ఎం సాంబయ్య, కే శ్రీను, వై శంకర్, ఎం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 11 : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్, ఐల మహేందర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ పట్టణ కేంద్రంలో దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని తగలబెట్టడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శవయాత్ర నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్దకు వచ్చి అక్కడ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులకు సిగ్గుండాలి అన్నారు రాష్టంలో అధికారంలో రావడానికి 6గ్యారంటీలు 66 మోసలతోని ప్రజలను నమ్మించి అబద్ధపు హామీలతో గద్దనెక్కిన కాంగ్రెస్ 100రోజుల్లో అమలు చేస్తామని గాడిద గుడ్డు అని మాట్లాడుతున్నారన్నారు రైతులకు పూర్తి మొత్తంలో రైతు రుణమాపి కాలేదన్నారు నిరుద్యోగులకు ఇస్తా అన్నా నిరుద్యోగ భృతి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంట్ స్కూటీ లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు పూర్తిగా మర్చిపోయారన్నారు. గ్యాస్ మీద 50రూపాయాలు పంచారని నరేంద్ర మోదీ గారి చిత్రపటం దహనం చేసిన కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాట తప్పిన రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు తగల బెట్టాలని ప్రశ్నించారు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద దేశంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోదీ గారన్నారు. తెలంగాణ ప్రజల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి అంత చిత్తశుద్ధి ఉంటే ఆయన 500 రూపాయలకు ఇస్తాను అన్న గ్యాస్ సిలిండరు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి ఇవ్వాలన్నారు ఇప్పటికీ ఎంతమందికి ఇచ్చారో లెక్క చెప్పాలన్నారు గ్యాస్ సిలిండర్ మీద రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్నా సబ్సిడీ ఏమైందన్నారు. గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుకోవడానికి మాత్రమే ఇలాంటి దిష్టిబొమ్మ కార్యక్రమాలు పెట్టుకొని ప్రజలను డైవర్ట్ చేసే కుట్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి గారి కుమార్తె అంశారెడ్డి నిన్నటి రోజున మాట్లాడుతూ బిజెపి నాయకులు జై శ్రీరామ్ అంటూ రాజకీయాలు చేస్తురని దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మాట్లాడిన మాటలు కరెక్ట్ కాదన్నారు ఒక హిందువు అయ్యుండి హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. నిన్నటి రోజున వారు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని లేదంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బిజెపిని అడుగు పెట్టనీయమని మాట్లాడడం అవివేకమని మూరు?డు మాట్లాడే మాటలని. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రతి ఎన్నికల్లో బిజెపి గెలిచిందన్నారు ఆ గెలుపు రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా అని గుర్తు చేశారు తెలంగాణలో బిజెపిని అడుగు పెట్టకుండా ఆపడం రేవంత్ రెడ్డితో కాదన్నారు రేవంత్ రెడ్డి తాతలు ముత్తాతలు దిగొచ్చినా ఆగే ప్రసక్తే లేదన్నారు రానున్న ఎన్నికల్లో తెలంగాణ గడ్డమీద ఎగిరేది కాషాయ జెండానే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఇంకోసారి బిజెపి నాయకులను కానీ ప్రధాని నరేంద్ర మోడీ గారిని కానీ బిజెపిని కానీ కించపరిచే విధంగా మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు తగిన గుణపాఠం చెప్తామని చెరించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ సిల్వర్ జనార్ధన్ గారు సుమతి గారు అరవిందు పంజాల వెంకటేష్ గౌడ్ కొన్ని రాజశేఖర్ పంజాల కుమార్ గౌడ్ అనంత సాయి గౌడు రెక్సీ గౌడ్ ప్రభాకర్ రాజు స్వామి గడ్డమీద ప్రశాంత్ మహిళా నాయకులు మంతూరి మమత మంతూరి సరిత భక్తమాల స్వరాజ్యలక్ష్మి మరియు చాలామంది మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావుపులే స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 11 : సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సిఐటియు గజ్వేల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించారని అయన అంటరానితనంలేని, సమా సమాజాన్ని స్థాపనకు పోరాటాలు చేశారని అన్నారు మహిళాలల కు చదువు ఉంటే కుటుంబము వ్యవస్థ బాగుంటుందని భావించి తన భార్య అయినా సావిత్రి భాయ్ పూలె గారి కి చదువు నేర్పించి, స్త్రీలకు వితంతువులకు అణగారిన వర్గ బాలికలకు విద్యను అందిచలని వారి కోసం మోటమొదటి పాఠశాల ను 1848 పూణే లో ప్రారంభిచారు 1873 సెప్టెంబర్ 24నా తన అనుచరుల తో కలిసి(సత్యషోదక్ సమాజ్) అనే సంఘం ఏర్పాటు చేసారు అణగారిన వర్గాల వారి కోసం పని చేసి ఈ సంఘం లో అన్ని మతాలు, కులాల, ప్రజలను చేర్చుకొని చైతన్యవంతం చేశారు నేడు భారతదేశంలో భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం సవరణలు చేస్తూ ప్రాథమిక హక్కుల ఉల్లంఘన పాల్పడుతుందని అన్నారు భిన్న మతాలు భాషలు సాంప్రదాయం కలిగిన దేశంలో వైవిధ్యాన్ని ధ్వంసం చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక అణిచివేత వివక్షలకు వ్యతిరేకంగా జ్యోతిరావు గారి స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్ సిఐటియు నాయకులు చంద్రశేఖర్ రెడ్డి రాజులు,మనోజ్ కుమార్, నర్సింలు,శ్రీనివాస్ వెంకట చారి, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే గారికి ఘన నివాళులు.!



తొలి అడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 11 : ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు గారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, సామాజిక అసమానతలను తొలగించిన, గొప్ప భారతీయ ఆలోచనపరుడు, రచయిత, తత్వవేత్త,సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, మహాత్మజ్యోతిరావుపూలే గారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ, వారికి నా ఘన నివాళులు అర్పిస్తున్నాను. దేవుడు ఒక్కడే, ఆయనే అందర్నీ సృష్టించాడు.స్త్రీ అయినా పురుషుడైనా అందరూ స్వేచ్ఛగా పుట్టారు.అన్ని హక్కుల్ని అందరూ సమానంగా అనుభవించాలి పోరాడిన గొప్ప మహనీయుడు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు), ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, ఎద్దులపురం గోపాలరావు,నర్వనేని పుల్లారావు, లచ్చు నాయక్, మోదుగ రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్,రామ్ శెట్టి నాగేశ్వరరావు, ముత్తినేని గోపి, షఫీ,మిరియాల కిరణ్ కుమార్ ,దాసరి నాగయ్య, పురస్తాపురపు శ్రీను, గార్లపాటి నరసింహారావు, చాకలి ఎస్సీ సాధన సమితి జనరల్ సెక్రటరీ ముదిగొండ వెంకటాపయ్య, కృష్ణ, మాదుగుల నాగరాజు, మాధవరావు, గోపి, వెంకటేష్, మల్కం బద్రం, పత్తిపాటి మోహన్, గ్రామస్తులు, పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు...

# కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం

- సెంటర్ల నిర్వాహకులు తరుగు పేరిట రైతుల పొట్టకొట్టొద్దు
- కేంద్రాల వద్ద...రైతులకు సకల వసతులు కల్పించాలి
- వరి ధాన్యం బస్తా 41 కేజీలకు మించి ఉండొద్దు
- కొనుగోలు కేంద్రాల వద్ద దందాలకు అవకాశం కల్పించొద్దు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 11 :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తుండగా, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అన్నదాతలు లబ్ధి పొందాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బెజగామలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సకల సదుపాయాలు కల్పించాలని, తేమ పేరిట కోత కోయకుండా ధాన్యాన్ని 41 కేజీలకు మించి తూకం వేయవద్దని స్పష్టం చేశారు. అంతేకాకుండా అకాల వర్షాలు పడుతున్నందున రవాణా వాహనాలు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని, నిబంధన మేరకు దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.

ధాన్యం తరుగు పేరిట గతంలో ఫిర్యాదు రాగా, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సన్నధాన్యం సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉండగా, రూ 500 బోనస్ అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలలో జమ అయ్యేలా చూడాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిల్వ ఉండకుండా చూడాలని, సెంటర్ల నిర్వాహకులు దళారీ దందా ప్రోత్సహించకుండా రైతులకు న్యాయం చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సెంటర్ల వద్ద అధికారుల నిఘా కొనసాగాలని, రైతులకు సమస్యలు ఉత్పన్నమైతే ప్రభుత్వం, అధికారుల దృష్టికి తేవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగాధర్, నేతలు శివారెడ్డి, సుఖేందర్ రెడ్డి, రాములు గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, పోచయ్య, బాబురావు, సత్యనారాయణ, గుంటుకు శ్రీనివాస్, రంగారెడ్డి, అశోక్, రాములు, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

లబ్ధిపొందే ట్రంప్ ఎత్తుగడ!

డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం తలకెక్కుతోందా! ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక గతంలో మాదిరి ఈసారి కూడా చైనా మీద ఏదో ఒక సాకుతో వాయిదా లేదా సుంకాల తగ్గింపు చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125 శాతం విధిస్తున్నట్లు, దాని మీద ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్ను పోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్‌మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా గురించి కొద్ది రోజుల క్రితమే సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ట్రంప్ యంత్రాంగం తోసి పుచ్చింది. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచ వ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా మీద విధించిన 125 శాతంపై వెనక్కు తగ్గేది లేదన్న తరువాత కూడా చైనా స్టాక్ మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం నాడు పెరిగాయి. ఈ పూర్వరంగంలో చైనా మీద ప్రతి సుంకాలు ఎందుకు ప్రభావం చూపలేదు? పర్యవసానాలు ఏమిటి? అసలు ట్రంప్ ఎందుకు వెనక్కు తగ్గాడనే చర్చ, విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను అని చెబుతున్నారన్నాడు. అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ... చైనా మాత్రం తగ్గేదేలే అని చెప్పింది. మిత్ర పక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 23 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది. మనం అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్ధం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసి ఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బిజెపి పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది. అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం నిరసన ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చు కుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 135 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. చైనా సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలాన్ మస్క్ వీధులకెక్కి విమర్శించుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడ మీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది, ఎవరు ఎలా స్పందిస్తారో తెలియదు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి. బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. పోరాడే వారే కాదు, జయచంద్రలు కూడా ఉన్నారు. ద్రోహానికి పాల్పడిన జయచంద్రను ఉపయోగించుకున్న వారే చివరికి హతమార్చారన్న కథ పునరావృతం అవుతుందా? చూద్దాం!

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెవెన్యూ మంత్రి పొంగులేటి పర్యటన.

- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.
- ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ హాజరు.







తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 11: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా మణుగూరు మండల కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 4 కోట్ల 30 లక్షలు అంచన ఖర్చుతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి తరగతి గదులకూ శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, భద్రాచలం ఐటీడీఏ %ూా% రాహుల్, అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, చదువు ఒక్కటే విద్యార్థులకు భవిష్యత్తును ఇస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రభుత్వ అధికారులు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, మణుగూరు టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మణుగూరు మహిళ అధ్యక్షురాలు సౌజన్య, మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం...

- సన్న బియ్యం ముమ్మాటికీ కేంద్రానివే..
- బిజెపి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య..



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి ఏప్రిల్ 11 : పెగడపెల్లి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెగడపల్లి బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మద్దులపల్లి గ్రామంలో తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు గరీబు కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఇస్తున్న సన్నబియ్యం గురించి వివరించారు. అనంతరం గిరిజన తండాలోని అజ్మీరా శ్రీనివాస్ నాయక్ ఇంట్లో సామూహిక భోజనం చేశారు..ఈసందర్భంగా బిజెపి నాయకులు కన్నం అంజయ్య ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రములోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందని దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యం మాత్రమే ఇచ్చి అన్ని తామే ఇచ్చినట్టు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సారపాకలో ముఖ్యమంత్రి మరియు మంత్రులందరూ తిన్న సన్న బియ్యం బువ్వ మోడీ గారి ఇచ్చిన సన్న బియ్యమేనని అన్నారు. తెలంగాణా కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం దేశం అంతట ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారని దీనికి భారతదేశంలో విభిన్న సంస్కృతులు కలిగిన జీవన విధానం ఉందని ఒక్కొక్క రాష్ట్రంలో ఆయా రాష్ట్ర ప్రజల ఆహారపు అలవాట్లు ఒక్కొక్క విదంగా ఉన్నందున ఆ రాష్ట్ర ప్రజల దైనందిన జీవనంలో ఏవి అవసరమో గుర్తించి ఆయా దినుసులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గోధుమ పంటకు సంబంధించి ఆహారపు పదార్థాలు తింటారు కాబట్టి ఉత్తర భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా గోధుమలు పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో బియ్యం ఎక్కువగా తింటారు కాబట్టి బియ్యం పంపిణీ చేస్తుందని ఈ విషయాలు తెలియకుండ వాస్తవాలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.జైశ్రీరామ్ అంటే ఏమి రాదని మాట్లాడిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గతవారం రోజుల నుండి గుళ్ళు గోపురాలు ఎందుకు తిరుగుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. హిందూ దేవుళ్లను అవమానించడం తర్వాత దేవాలయాల చుట్టూ తిరగడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందన్నారు.ధర్మపురి మండలంలో దొడ్డు బియ్యం పంపిణి చేస్తే ప్రశ్నించిన బిజెపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్,నాయకులు తోడేటి గట్టయ్య, మన్నే రమేష్, కదారి జనార్దన్, షేరు అంజన్న,పెద్ది బీరయ్య, తడగొండ శ్రీనివాస్, నెల్లి చందు,సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆదివాసీల పేరు చెప్పి బెదిరిస్తే నాకు ఫోన్ చేయండిబీఊకే .ముద్ద రాజు

తొలి అడుగు, మణుగూరు ఏప్రిల్ 11: అందరికీ నమస్కారం. నా పేరు ఊకే ముద్ద రాజు మణుగూరు ఆదివాసి జేఏసీ ముఖ్య సలహాదారు పినపాక కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి..మణుగూరు ప్రజలకు ముఖ్య గమనిక...మణుగూరు వ్యాప్తంగా ఆదివాసి కుల సంఘాల పేరు చెప్పి కొంతమంది సంఘ నాయకులు, పెద్దలుగా చలామణి అవుతున్న ఆదివాసి ద్రోహులు చిన్నాచితక అన్ని రకాల వ్యాపారస్తులను, గృహ యజమానులను ఆదివాసీల వివిధ సంఘాల పేరుతో బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని మా దృష్టికి వచ్చింది. మీరు ఎవరికీ ఎటువంటి దబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. మీకు మేము అండగా ఉంటాం. నిజమైన ఆదివాసీలు ఎవరు ఇలాంటి పనులు చేయరు.వీరి వల్ల ఆదివాసి సమాజం చిన్న చూపుకు, ఏవగింపుకు గురవుతుంది కావున ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎవరైనా ఆదివాసీలమని చెప్పి మిమ్మల్ని బెదిరిస్తే, ప్రతి మండలంలో ఆదివాసి జేఏసీ టీములు కలవు వారి దృష్టికి సమస్యను తీసుకువెళ్లండి.బెదిరింపులకు పాల్పడుతున్న వారి నుండి మీకు రక్షణ కల్పిస్తారు..

# బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేనిపై విచారణ పూర్తయ్యేనా?

- ఆడ - మగ విత్తనాల పేరుతో గిరిజన రైతులకు గాలం
- చైర్మన్ పదవి నుండి తొలగిస్తారా లేదా అంటున్న వైస్ చైర్మన్, డైరెక్టర్లు
- పోలీసు కేసులపై హై కోర్టులో క్వాష్ - పిటిషనర్లతో లక్కినేనికి కుదిరిన రాజీ?



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్ పై వచ్చిన ఆరోపణలపై సొసైటీ వైస్ చైర్మన్ సహ సభ్యులందరూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.సి.ఓ. ఎస్డి ఖుర్షీద్ కు ఫిర్యాదు చేశారు. చైర్మన్ పై రైతులు చేసిన ఫిర్యాదులు అనుసరించి విచారణ చేపట్టాలని చైర్మన్ ను పదవి నుండి తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన డి.సి.ఓ. ఎస్డి ఖుర్షీద్ లక్కినేని సురేందర్ పై నమోదైన కేసులు మరియు రైతులు చేసిన ఫిర్యాదులకు సంబంధించి సమగ్ర విచారణ చేపట్టాలని ఇల్లందు సహాయ రిజిస్ట్రార్ ఏ.వెంకట రాజశేఖర్ రెడ్డిని ఆదేశించారు.

అసలేం జరిగింది?

టేకులపల్లి మండల కేంద్రంలోని బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్ తనతో కొందరు విత్తన వ్యాపారులను తీసుకుని తమ గ్రామాల్లోకి వచ్చి మంచి దిగుబడి వస్తుందని నమ్మించి గిరిజన రైతులకు యాసంగి ఆడ మగ మొక్క జొన్న విత్తనాలు విక్రయించారని కానీ ఆ విత్తనాలు నకిలివని, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్ చెప్పినట్లు దిగుబడి రాకపోగా నష్టం వాటిల్లిందని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు. అంతే కాకుండా చేసిన మోసం బయటపడకుండా ఉండేందుకు నకిలీ విత్తనాలు అంటగట్టిన పలు గ్రామాల్లోని రైతులకు మాయ మాటలు చెప్పి వారి పంట చేలను దున్నించి ఆధారాలు దొరక్కుండా మోసం చేశాడని మరి కొంతమంది రైతులు వేరు వేరు ఫిర్యాదులు చేశారు.

ఈ ఫిర్యాదులను స్వీకరించిన టేకులపల్లి మండల పోలీసులు ప్రాథమిక విచారణ చేసి బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్, కొందరిపై విత్తన చట్టం, అట్రాసిటీ చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండుకు పంపించారు. నెలరోజుల అనంతరం వీరు బెయిలు మీద బయటకు వచ్చారు. అయితే సొసైటీ నిబంధనల ప్రకారం చైర్మన్ సహా డైరెక్టర్లు ఎవ్వరూ వ్యవసాయ సంబంధమైన వ్యాపారాలు నిర్వహిస్తే వారి పదవులకు అనర్హులు. దీంతో సొసైటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస చౌదరి సొసైటీలోని తొమ్మిది మంది డైరెక్టర్లు కలిసి భద్రాద్రి జిల్లా కో ఆపరేటివ్ అధికారిని కలిసి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ ను తక్షణం పదవి నుండి తప్పించాలని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన డి.సి.ఓ. ఎస్డి ఖుర్షీద్ లక్కినేని సురేందర్ పై నమోదైన కేసులకు సంబంధించి రైతులు చేసిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టాలని ఇల్లందు సహాయ రిజిస్ట్రార్ ఏ. వెంకట రాజశేఖర్ రెడ్డిని ఆదేశించారు. కాగా ఇల్లందు సహాయ రిజిస్ట్రార్ ఏ. వెంకట రాజశేఖర్ రెడ్డికి నిజాయితీ పరుడైన అధికారిగా పేరుండడంతో ఆయన ఇచ్చిన విచారణ నివేదిక ఆధారంగా సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ తన పదవిని కోల్పోవడం ఖాయమని మండలంలో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది.ఐతే సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ మాత్రం తాను ఎలాంటి తప్పు చేయలేదని కావాలని తనపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని, కావాలనే కొందరు తనపై పనిగట్టుకొని రైతులను అడ్డు పెట్టుకుని నా వ్యక్తిగత రాజకీయ జీవితాన్ని నాశనం చేయడానికి ఈ రకమైన ఆరోపణలు చేస్తున్నారని సన్నిహితుల వద్ద బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

బాధిత రైతులతో రాజీ కుదిరిందా?

వ్యవసాయ శాఖ ఆమోదించిన నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని తెలంగాణ విత్తన చట్టం స్పష్టంగా చెబుతుంది. అదేవిధంగా ప్రభుత్వం అనుమతించిన అధీకృత ఏజెంట్ అంటే వ్యవసాయ శాఖ తరపున మాత్రమే మంచి నాణ్యత కలిగిన విత్తనాలు విక్రయించడానికి అనుమతి ఉంటుంది. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా అధిక దిగుబడులు వస్తాయి అంటూ సొసైటీ చైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి చెప్పడంతోనే రైతులు మోసపోయారని తెలుస్తుంది. గతంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కూడా నకిలీ విత్తనాలు విక్రయించి అమాయక రైతులను మోసం చేస్తే సహించబోమని, హెచ్చరిస్తూ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విషయంలో సమన్వయంతో పని చేయాలని సూచనలు ఇచ్చారు. అయినా తమకున్న రాజకీయ పలుకుబడితో కొంతమంది రైతులను మోసం చేస్తూనే ఉన్నారు. ఈ కోవలోనే టేకులపల్లి మండలంలోని ఐదారు గ్రామాలకు చెందిన పదుల సంఖ్యలో రైతులు నకిలీ విత్తనాలు కొని దారుణంగా మోసపోయారు. ఐతే ఈ విషయమై టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన అన్ని కేసుల పై తెలంగాణ హై కోర్టులో క్వాష్ పిటిషన్ వేసి, బాధిత రైతులతో రాజీ కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా సొసైటీ చైర్మన్ పదవి నుండి లక్కినేనై సురేందర్ని తొలగించేవరకు ఊరుకోమని, అవినీతిపరుడైన చైర్మన్ వల్ల సొసైటీ పరువు ప్రతిష్టలు దిగజారిపోయాయని వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ఆరోపిస్తున్నాడు. సొసైటీ చైర్మన్ పదవి నుండి లక్కినేని సురేందర్ ని తొలగించాలని గతంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టినా జిల్లా సహకార అధికారి స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై తెలంగాణ హై కోర్టులో ఫిర్యాదు చేస్తామని సొసైటీ ను ప్రక్షాళించే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేసాడు.

విచారణ నివేదిక డి.సి.ఒ కి అందజేశాం: ఏ.వెంకట రాజశేఖర్ రెడ్డి, సహాయ రిజిస్ట్రార్ ఇల్లందు సర్కిల్

ఈ మొత్తం వ్యవహారంలో విచారణ అధికారిగా నియమింపబడిన ఇల్లందు సర్కిల్ సహాయ రిజిస్ట్రార్ ఏ.వెంకట రాజశేఖర్ రెడ్డిని చరవాని లో వివరణ కోరగా.. బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ఇచ్చిన ఫిర్యాదును అనుసరించి నిర్ణీత గడువులోగానే విచారణ పూర్తిచేసి జిల్లా సహకార అధికారికి అందజేయడం జరిగిందని తెలిపారు. సుమారు 21 కోట్ల రూపాయలకు సంబంధించి రికార్డులు పరిశీలించామని తెలిపారు. సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ టేకులపల్లి మండల పరిధిలో రైతులకు ఆడ మగ విత్తనాలను విక్రయించిన కేసులు హై కోర్టు పరిధిలో ఉండడం వలన తాను ఇప్పుడేమి చెప్పలేనని చెప్పారు.



## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి పీఠం లో అంగరంగ వైభవంగా భక్తుల ప్రత్యేక పూజలు





తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 11 : హుజురాబాద్ మండలం లోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామపంచాయితీ పరిధిలో గల కొత్త కాలనీ లో శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి పీఠం దేవాలయంలో శుక్రవారం పర్వదిన సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు . ఆలయ ప్రధాన అర్చకులు రేవూరికళ్యాణ్ రామ్ మరియు ఆలయ ప్రధాన కార్యనిర్వాహకులు రేవూరి.శ్రీవాణి ఆధ్వర్యంలో అమ్మవారికి చక్రస్నాన అభిషేకం , సహస్ర నామ పారాయణం విశేషమైన పూజలు నిర్వహించారు . అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు కరీంనగర్ వరంగల్ , హనంకొండ , జమ్మికుంట , హుజురాబాద్ మరియు గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు తదనంతరం భక్తులకు ఆలయ ప్రధాన కార్యనిర్వాహకులు శ్రీ వాణి ఆధ్వర్యంలో అన్నదాతలు యాద వెంకటయ్య శ్రీదేవి దంపతులు దురిశెట్టి ఓంకారాచారి విద్యా దంపతులు మడూరి వెంకటేశ్వర్లు విద్యుల్లత దంపతులు మరియు దారీ గౌరీ శెట్టి వేణుగోపాల్ రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేసారు ఇ కార్యక్రంలో భాగంగా ఆలయ అర్చకులు మాట్లాదుతూ అమ్మవారి దేవాలయం అభివృద్ధి కోసం స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ గారు ప్రభుత్వం ద్వారా అభివృద్ధి కి సహకరించాలని ఆలయం వచ్చే శరనవరాత్రి ఉత్సవాల వరకు ప్రభుత్వం ధ్వారా నిధులు కేటాయించి అత్యంత సుందరంగా అమ్మవారి సేవలో పాలుపంచుకోవాలని కోరారు ఇ కార్యక్రంలో ఆలయం అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు .

## ఘనంగా మహాత్మా జ్యోతిభాపూలే జయంతి




తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 11 : మహాత్మ జ్యోతిబాపూలే 198 జయంతి భారత్ మాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సంఘసంస్కర్త మహిళా విద్య అభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి దాత మహాత్మ జ్యోతిబాపూలే ఎక్కడో ఆకాశంలో శూద్రులకు అతిశూద్రులకు స్త్రీలకు అందకుండా ఉన్న విద్యను సామాన్యులందరికీ చేర్చిన విద్యా ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలే కు హృదయపూర్వక జయంతి శుభాకాంక్షలు జమ్మికుంట విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది ఘనమైన నివాళులు అర్పించినారు సబ్ ఇంజనీర్ వివేక. ఫోర్ మెన్ సంపత్ ముని ఎస్ ఎల్ ఐ లైన్స్ పెక్టర్స్ రవి సాంబయ్య , లైన్ మెన్స్ శ్రీనివాస్ , నరేష్ , ధోడ్డే భాస్కర్ అసిస్టెంట్ లైన్మెన్ ఎస్ రాజయ్య వెంకటేష్ శ్రవణ్ బిల్ కలెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# దళితులపై ప్రభుత్వానికి చిన్నచూపా లేక అధికారుల నిర్లక్ష్యమా

## దళిత బందు లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే కు వినతి



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 11 : అధికారుల నిర్లక్ష్యం కారణంగా జనవరి 27 తారీఖున దళిత బంధు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన కూడా దళిత బంధు పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వ అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే జిల్లా కలెక్టర్ మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మండల ఎంపీడీవోలను మరియు మున్సిపల్ కమిషనర్లను అందరిని కలిపి ఒక రివ్యూ మిటింగ్ నిర్వహించి ప్రభుత్వం దళిత బంధు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా వారు ఎందుకు పథకాన్ని అమలు చేయడం లేదో ఆ రివ్యూ మీటింగ్ లో అడిగి తెలుసుకుంటానని మరోసారిదళిత బంధు రెండో విడత జాప్యం జరగకుండా చూస్తానని హామీ ఇస్తూ అతి త్వరలోనే లబ్ధిదారులు అందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ని కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆకనపల్లి శిరీష రామంచ రాకేష్, సరిగమల విజయ్, అంబాల శంతన్, నాగవెల్లి పైడి తదితర దళిత బంధు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# ఆ జట్టు చెత్త రికార్డు ఆర్‌సిబి ఖాతాలోకి



తొలిఅడుగు, : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు సొంత మైదానం చిన్నస్వామి స్టేడియం కలిసి రావడంలేదు. ఈ ఐపిఎల్‌లో ఆడిన రెండు మ్యాచ్‌లలలో ఆర్‌సిబి ఓటమిని చవిచూసింది. గురువారం ఆర్‌సిబి, డిసికి మధ్య జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఘన విజయం సాధించింది. దీంతో ఆర్‌సిబి జట్టు చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తన సొంత మైదానంలో 44 సార్లు ఓడిపోగా ఇప్పుడు ఆర్‌సిబి జట్టు 45 సార్లు ఓడిపోవడంతో ఆ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ అనంతరం ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పటీదార్ మీడియాతో మాట్లాడారు. తాము బ్యాటింగ్ చేసే టప్పుడు పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా మారిందన్నాడు. తాము ప్రారంభంలో పిచ్‌ను గమనించిప్పుడు బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని భావించాం కానీ చివరలో మాత్రం బ్యాటింగ్ చేయడం కష్టంగా మారిందని వెల్లడించారు. నెక్ట్స్ మ్యాచ్‌లో తాము చేసిన తప్పులను సరిదిద్దుకుంటామని వివరణ ఇచ్చాడు. టిమ్ డేవిడ్ ఆఖర్లో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడని ప్రశంసించారు. పవర్ ప్లేలో తమ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని కొనియాడారు. సొంత, బయట రికార్డుల గురించి తాను పట్టించుకోను అని, నాణ్యమైన క్రికెట్ ఆడేందుకు మా జట్టు ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నాడు.

# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- వాక్ఫ్ బిల్ కు జిల్లాలో వ్యతిరేక నిరసన సెగలు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11 : వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం నమాజ్ అనంతరం సారపాక పట్టణంలోని మస్జీద్ ఎ దావత్ పెద్ద మసీదులో ముస్లింలు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి, మస్జిద్ నుంచి మెయిన్ రోడ్డు వరకు ప్లకార్డులతో నిరసన ర్యాలీలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ దేశ రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లింలు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, రాజ్యాంగ వాదులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ విరుద్ధమైనటువంటి బిల్లును ఎదురుకోవటానికి దీన్ని రద్దు చేసే వరకు కూడా పోరాటానికి సిద్ధపడటం జరుగుతుంది.వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్దాలతో యూనియన్ ఐక్యతను

# దెబ్బతీయాలనుకోవడం మూర్కత్వం



రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా



రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే కార్యదర్శులు మేకల సత్యనారాయణ

తొలిఅడుగు శేరిలింగంపల్లి : జర్నలిస్టుల సమస్యల పట్ల అవగాహన లెనోళ్ళు,ఏనాడు యూనియన్ ఆఫీస్ మెట్లు ఎక్కనోళ్ళు, యూనియన్ లో సభ్యత్వమే లెనోళ్లు,జిల్లా మహాసభలకు రానోళ్లు నేడు మన టీయూడబ్ల్యూజే యూనియన్ నుండి రాజీనామా చేసి వేరే యూనియన్ లో చేరుతున్నట్లు ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష,కార్యదర్శులు ఎం డి సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, శేరిలింగంపల్లి అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ లు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు యూనియన్ క్రియాశీల వ్యవహారలతో సంబంధం లేని వారు మా యూనియన్ పేరు వాడుకోవడం సరికాదని విమర్శించారు. ఇంతవరకు మన యూనియన్ లో ఏ మీటింగ్ కు రానోళ్ళు, మరో యూనియన్ లో జర్నలిస్టుల కోసం ఏమో చేస్తామని ప్రకటించటం వింతగా ఉందని అన్నారు. యూనియన్ అంటే అసలు అవగాహన లేనోళ్ళు, మహాసభలు అంటే తెలువనోళ్ళు,అధికార మార్పిడి ఎజెండాగా మహాసభలు అని ప్రకటనలు చేసిన వారికి, మరీ ఏ మహాసభలు ఎక్కడ జరిగిన ఎం మార్పిడి జరుగతదో తెలుసుకుంటే బాగుంటుందని హితవు పలికారు. మా యూనియన్ లో నిర్వహించే ఒక మండలం, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సదస్సులు, సభలకు వచ్చేంత మంది కూడా ఆ జిల్లా మీటింగ్ కు రాకున్నా రాజకీయ పార్టీల మాదిరిగా పదింతలు ఎక్కువ చేసి ప్రచారం చేయడం శోచనీయం అని అన్నారు. పాపం జిల్లాలోని ఆయా మండలాల జర్నలిస్టులకు రకరకాలుగా వత్తిడి తెచ్చి, భయపెట్టిన వారు ఆశించిన వారు రాకపోవడంతో ఎటు పాలు పోనీ పరిస్థితి దాపురించిందన్నారు. ఎవరు ఎవరి యూనియన్ లో ఎవరిని ఆహ్వానించారో తెలియని తికమక పరిస్థితి ఆ సమావేశంలో దాపురించింది. టీయూడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ లో సదరు జర్నలిస్టులకు సభ్యత్వమే లేదని పేర్కొన్నారు. మా యూనియన్ కు చెందిన ఒక 5 మంది మాత్రమే మా వాట్సాప్ గ్రూపు నుండి లెఫ్ట్ అయ్యారని దానికి వందరెట్లు ఎక్కువ చేసి ప్రచారం చేస్తున్నారన్నారు. దయచేసి అబద్ధపు ప్రచారం మానుకోవాలని, ఒక వేళ పోయినోళ్లు అంత గొప్ప నేతలు అయితే ముందే యూనియన్ నుండి బహిష్కరించే వాళ్ళం అని, మా యూనియన్ గురుంచి మాట్లాడే స్థాయి వాళ్ళది కాదన్నారు.

**- జర్నలిస్టుల యూనియన్ అంటేనే టీయూడబ్ల్యూజే -ఐజేయూ.**

దేశంలో అయిన ఉమ్మడి ఏపీ లో అయిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో అయిన జర్నలిస్టుల గురుంచి పోరాటాలు చేసే,సంక్షేమాలు అందించే, ప్రతి ఒక్క జర్నలిస్టుల బాగోగులు చూసుకునే సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయూ మాత్రమే అని ప్రతి ఒక్కరికి తెలుసని సలీమ్,సత్యనారాయణలు,విజయ్ కుమార్ లు అన్నారు..నాటి నుండి నేటి వరకు విలువలతో కూడిన సంఘం అనేక విజయాలు సాధించిందన్నారు..అక్రిడేషన్ కార్డుల నుండి మొదలుకొని ఇతర అన్ని రకాల ప్రయోజనాలు యూనియన్ పోరాటాల వల్లనే సాధ్యం అయ్యిందని, రాష్ట్రంలో మెజార్టీ వర్కింగ్ జర్నలిస్టులు మా యూనియన్ లోనే ఉండటం గర్వకారణంగా ఉందన్నారు.జిల్లాలోని జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫైసిల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ల సహకారంతో అకాడమీ తరుపున శిక్షణా తరగతులు, యూనియన్ తరువున ఆరోగ్య శిబిరాలు,క్రీడా పోటీలు నిర్వహించాటానికి కృషి చేస్తున్నాం అని తెలిపారు.యూనియన్ తరుపున జిల్లాలోని జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించటం జరిగిందని,మరిన్ని కార్యక్రమాలను అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు.యూనియన్ నుండి ఒకరిద్దరు పోయినంత మాత్రాన నష్టం లేదని,జర్నలిస్టులు అంతా మా పక్షంగానే ఉన్నారన్నారు.

# సామాజిక విప్లవ యోదుడు జ్యోతిభాపూలే

- జ్యోతిభాపూలే ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలి
- జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్ ఛార్జి ప్రేమ్ కుమార్



తొలిఅడుగు, కూకట్ పల్లి: సామాజిక విప్లవ యోధుడు మహాత్మా జ్యోతిభాపూలే అని, మహాత్మా పూలే దంపతుల ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్ ఛార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మహాత్మా జ్యోతిభాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడారు. వేళ్లూనుకున్న మూడవిశ్వాసాలు, వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న తీవ్రమైన దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాటం చేశాడన్నారు. ఓ దశలో బడుగు, బలహీన వర్గాలకు విద్య నేర్పడానికి విద్యా వ్యాప్తి కోసం విశేష కృషి చేశాడన్నారు. అనాథల కోసం సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేశాడని తెలిపారు. సమాజం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని అన్నారు. అడుగడుగునా ఉన్న వివక్ష, కులరక్కసిపై పోరాడిన యోధుడు అని తెలిపారు. ఆయన చూపిన సామాజిక పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరారు. భారతదేశ సామాజిక విప్లవ యోధుడు, సంఘ సంస్కర్త మహాత్మా పూలే దంపతుల బాట ఎప్పటికీ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.

# కెప్టెన్ల మీటింగ్‌కి డుమ్మా కొట్టిన డేవిడ్ భాయ్..

తొలిఅడుగు, 2025 ప్రారంభానికి ముందు కెప్టెన్ల మీటింగ్‌ను స్కిప్ చేసిన డేవిడ్ వార్నర్, తన జట్టుతో ప్రాక్టీస్ మ్యాచ్‌కు ప్రాధాన్యత ఇచ్చాడు. వర్షం కారణంగా వాయిదా పడిన సాధనను కవర్ చేస్తూ, జట్టు కాంబినేషన్లపై దృష్టి పెట్టాడు. కెమెరాల ముందు కాకుండా్రాూా 2025 ప్రారంభానికి ముందు నిర్వహించిన అధికారిక కెప్టెన్ల సమావేశంలో డేవిడ్ వార్నర్ గైర్హాజరుకావడం చాలామంది అభిమానులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కరాచీ కింగ్స్‌కు కొత్తగా కెప్టెన్‌గా నియమితుడైన ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్ వార్నర్, పాకిస్తాన్ సూపర్ లీగ్ మూడవ విడత ప్రారంభానికి ముందు జరిగే మీడియా సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా, అతను దాన్ని స్కిప్ చేశాడు. బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్ వంటి స్టార్ కెప్టెన్లతోపాటు వార్నర్ కూడా ఉంటాడని అభిమానులు ఆశించగా, అతను కనపడకపోవడం చర్చనీయాంశంగా మారింది.